తగ్గేనూ? రెండూ అవసరమే కదా!

స్థూల దేహానికి వచ్చే జబ్బులను వైద్యుడు తొలగించితే, ఇక సూక్ష్మదేహానికి... అంటే మనస్సుకు పట్టే జబ్బులను వదిలించే వాడు గురువు. మళ్ళీ మళ్ళీ పుట్టడం... చావటం అనే సంసారమనే జబ్బును నయంచేసి మోక్షమనే పరమానందంలో కూర్చోబెట్టేవాడు గురువు. జబ్బు వచ్చిందని మనకు తెలుస్తోంది. దాని లక్షణాలు కూడా మనకు అర్థమవుతున్నాయి. కాని అది రాకుండా ఉండాలంటే ఏమి చేయాలో, ఎలా ఉండాలో మనకు తెలియడం లేదు. దానినే అజ్ఞానం అని, అధ్యాస అని అంటారు. పోని అందరికి అదే జబ్బు కదా! భవరోగమే కదా! ఒక్కటే మార్గము అవలంబించి దాన్ని పోగొట్టుకుందామా అంటే అలాక్కూడా కుదరటం లేదు. అది తెల్సినవాడు గురుపరమాత్మ ఒక్కటే. ఎవరు ఏ మార్గాన పోతే ఆ జబ్బు వదులుతుందో తెల్సినవాడతను.

శంకర భగవత్పాదులవారు ఆత్మబోధ చేస్తూ... ఈ జీవుడి జన్మకు కారణం వెనకచేసిన కర్మలేనన్నారు. పూర్వం తాను ఆచరించిన కర్మలలో ఏవి ఫలితాన్ని ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాయో, అవి మంచివైనా చెడ్డవైనా సరే... అవే ఈ జన్మ రావడానికి కారణం. కనుక ఆ జీవుడి కర్మానుసారంగానే అతని జీవనయానం కొనసాగుతుంది. అందుకే నాన్నగారు మన జీవితాలు తీసేసిన సినిమాలు అంటారు.

సరే జన్మ వచ్చేసింది. జన్మకు కారణమైన కర్మ ఎటువంటిదైతే అటువంటి మార్గంలోనే వాడికి ఆసక్తి కలుగుతుంది. అవగాహన ఏర్పడుతుంది. వాడు కర్మమార్గం అవలంబించాలా? యోగమార్గం మంచిదా? భక్తి మార్గంలో ప్రయాణించాలా? లేదా జ్ఞానమార్గంలో తరించాలా? అన్నది వాడికి తెలియదు. అది గురుదేవులకే తెలుస్తుంది. అందుకే గురువుగారు ఒక్కొక్కరికి ఒక్కోవిధంగా బోధిస్తూ ఉంటారు. వినేవారికి అది అర్థం కాదు. ఎవరి కర్మఫలాలు ఏమిటి? వాటిని ఎలా తొలగించాలి, అలా తొలగించేటప్పుడు వారిని ఎలా స్వాంతనపరచాలో వివరంగా తెల్సిన ఘనవైద్యుడు గురువు. గురుదేవుల బోధలు శ్రవణం చేయడం మందయితే వాటిని ఆచరించి అనుభవంలోనికి తెచ్చుకోవడం పత్యం. మందువాడి పత్యం చేయకుండా రోగం తగ్గలేదు వీడేమి వైద్యుడండి అంటే తప్పనీదిగాని వైద్యుడిది కాదు. శ్రవణం చేసిన దానిని మననం చేసుకుంటూ ఆచరించినప్పడే భవరోగం కూడా తగ్గుతుంది. ఆలశ్యమైనా ఆచరణలోనికి వస్తే తరించిపోతాము.

**- బొప్పన అరుణాదేవి, హైదరాబాద్**





ఓం నమో భగవతే శ్రీ రమణాయ

# రమణ భాస్కర

వ్యవస్థాపక సంపాదకులు : **బి.వి.ఎల్.ఎన్.రాజు**



**సంపుటి : 17** **సంచిక : 02** **అక్టోబర్ 2011**

**రమణ భాస్కర**
**ఆధ్యాత్మిక మాస పత్రిక**
**పేజీలు : 16**
గౌరవ సంపాదకులు
శ్రీమతి **P.H.V. సత్యవతి (హైమ)**

**చందా**
సంవత్సర చందా:రు॥150/-
విడి ప్రతి : రు॥ 15/-

**చిరునామా**
**రమణ భాస్కర**
శ్రీ రమణ క్షేత్రం,
జిన్నూరు - 534 265
ప॥గో॥ జిల్లా, ఆం॥ప్ర॥

పబ్లిషర్
**సద్గురు శ్రీ నాన్నగారు**
శ్రీ రమణ క్షేత్రం
జిన్నూరు ~ 534 265
☎ 08814 - 224747
9247104551

**ఈ సంచికలో....**

గుమ్మలూరు .... 06-04-2011

హైదరాబాద్ .... 15-07-2011

ప్రింటర్
శ్రీ భవాని ఆఫ్‌సెట్ ప్రింటర్స్
(దుడే శ్రీను) ఎస్.వి.ఆర్. కాంప్లెక్స్,
పాలకొల్లు, 9848716747

**(సద్గురు శ్రీ నాన్నగారి అనుగ్రహభాషణములు, 06-04-2011, గుమ్మలూరు)**

ప్రియమైన ఆత్మబంధువుల్లారా,

అన్ని శాస్త్రముల యొక్క సారం భగవద్గీత. మీకు అవకాశం ఉన్నప్పుడు గీతను పారాయణం చేయండి. రోజూ ఒకటి రెండు శ్లోకాలు చదివి, దాని అర్థం తెలుసుకొని, దానిని మననం చెయ్యండి. ఎవడైతే తన ఇంద్రియాలను, తన మనస్సును అదుపులో పెట్టుకున్నాడో వాడే లోకాన్ని జయించినట్లు అని పరమాత్మ చెప్పాడు. ఇంద్రియాలమీద, మనస్సుమీద ఆధిపత్యం సంపాదించటమే యోగం యొక్క ప్రయోజనం. సత్కర్మ నిష్కామంగా చేయటం వలన అంతఃకరణశుద్ధి అవుతుంది, అంతఃకరణం నిర్మలం అవుతుంది, అప్పుడు అది ఆత్మలో లీనమవుతుంది. సత్కర్మ నిస్వార్థంగా చెయ్యాలి కాని స్వార్థంతో చేస్తే కర్మవాసనలు మిమ్మల్ని చుట్టుకుంటాయి. మనరాజ్యాంగం వ్రాసిన అంబేద్కర్ హిందువే కాని చివరి రోజులలో బౌద్ధమతంలో చేరాడు. బౌద్ధమతంలో కులాల గొడవలేదు. బౌద్ధమతం మనకు నచ్చినా, నచ్చకపోయినా బుద్ధుడి హృదయం చాలా విశాలమైనది. అంబేద్కర్ ఒక సందర్భంలో ఏమని చెప్పాడు అంటే మీ కోసమే మీరు బతుకుతూ ఉంటే మీ లోపల మీరే ఉంటారు, శరీరం మరణించాక దీనిని గోతిలో పడేస్తారు, అంటే వల్లకాటితో మీ జీవితం సమాప్తం. అలాకాకుండా పదిమంది కోసం మీరు బతుకుతూ ఉంటే ఆ పదిమంది హృదయాలలో మీరు ఉంటారు. అంటే బతికి ఉండగా ఎంతోకొంత మీరు ఇతరుల గురించి ఆలోచిస్తే, వారికోసం జీవిస్తే మీ శరీరాన్ని గోతిలో పెట్టినా ఇతరుల హృదయాలలో

మీరు జీవించి ఉంటారు అని చెప్పాడు.

ఆసక్తి లేకుండా పని చేయటం నేర్చుకో. పనిచేస్తూ ఉండు, ఈ పని నేను చేస్తున్నాను అనే భావన వద్దు, ఫలితం కోసం ఎదురుచూడవద్దు. ఎంతసేపు ఫలితం కోసం లెక్కలు వేసుకొంటూ ఉంటే నువ్వు బాగుపడవు, నీకు ఆత్మజ్ఞానం కలుగదు. నీ శరీరయాత్రకు సరిపడ పని చేసుకొంటూ తరువాత సమాజరూపంలో ఉన్న ఈశ్వరుడికి అర్చన చెయ్యి. నిషిద్ధకర్మలు చెయ్యవద్దు, కామ్యకర్మలు చెయ్యకండి. సత్కర్మ కూడా గౌరవాలకోసం, భోగాలకోసం చెయ్యవద్దు. మనం ఏ పని చేసినా ఏకాగ్రంగా చెయ్యాలి, ఉద్రేకం పనికిరాదు. దైనందిన జీవితంలో మనకు కష్టాలు వస్తూ ఉంటాయి, గబుక్కున ఉద్రేకానికి గురికాకూడదు. ఎప్పుడూ జరిగిపోయిన గొడవలు తలపెట్టుకోవద్దు. అస్తమాను గతాన్ని తవ్వుకొంటూ ఉంటే మీ మనస్సుకు జ్వరం వస్తుంది అంటే మనస్సుకు దుఃఖం వస్తుంది. నీ చేతిలో ఉన్న పనిని హృదయపూర్వకంగా చెయ్యి. వచ్చేది వస్తుంది రానిది రాదు. మనుషులు దూడలను కర్రపుచ్చుకొని ఎలా తోలుకుని వెళతారో అలాగ మనం స్మశానంకు వెళ్ళేవరకు ఆ దేహప్రారబ్ధాన్ని అనుసరించి పరమాత్మ మనలను తోలుకుని వెళతాడు. ఇది వ్యవహారికం. రమణమహర్షిగారి భాషలో చెప్పాలంటే తోలుకెళ్ళేవాడు అబద్ధమే, వల్లకాటిలోనికి వెళ్ళేవాడు అబద్ధమే అంటారు. తోలేవాడు దేవుడు, తోలుకొనివెళ్ళబడేవాడు జీవుడు. ఈ రెండింటికి ఆధారంగా ఉన్న సత్యాన్ని నువ్వు గ్రహిస్తే ఇది అంతా అబద్ధం అని నీకు తెలుస్తుంది. ఆ గ్రహింపు నీకు లేకపోవటం వలన పుడుతున్నాము, చనిపోతున్నాము, ఖర్మ అనుభవిస్తున్నాము అని ఇటువంటి క్షోభలో పడి ఉంటున్నారు. నువ్వు అజ్ఞానంలో ఉన్నంతసేపు జీవుడూ నిజమే, దేవుడూ నిజమే, ఖర్మా నిజమే. లోపల ఉన్న అజ్ఞానాన్ని నువ్వు తొలగించుకోగలిగితే ఇంక చావులేదు, పుట్టుకలేదు, ఖర్మలేదు, నువ్వు నువ్వుగా ఉంటావు. అంటే నువ్వు ఏదిగా ఉన్నావో నువ్వు తెలుసుకునేవరకూ ఈ సంసార గొడవల్లో జీవుడనీ, దేవుడనీ, చావు అనీ, పుట్టుక అనీ, ఖర్మ అనీ ఈ అడవిలో పడి ఉంటావు. ఇది రమణవేదాంతం. రామాయణం జరిగిందా అని ఒకరు రమణస్వామిని అడిగితే జరగకపోతే ఏ గొడవలేదు, జరిగినా అది అబద్ధమే అన్నారు. కైక వరాలు అడగటం, రాముడు అరణ్యానికి వెళ్ళటం, రావణాసురుడు సీతను అపహరించటం, సీతకోసం రాముడు బాధపడటం ఇవన్నీ స్వప్నంలో భాగమే. దీనికి చైతన్యానికి ఏమీ సంబంధం లేదు. మనకు స్వప్నాలు ఎలా వస్తాయో అలాగే రామాయణం





మైండుని ప్యూరిఫై చెయ్యాలి. 100% మైండుకి ప్యూరిఫికేషన్ వస్తే జ్ఞానం దగ్గరకి వాడు వెళ్ళనక్కరలేదు, వాడి దగ్గరికే జ్ఞానం వస్తుంది. తుకారామ్ భక్తి యోగి, గాంధీగారు కర్మయోగి. గాంధీగారు కర్మను యోగంగా చేసారు. తుకారామ్ చేసిన భక్తి యోగం అయ్యింది. **విశుద్ధాత్మా** - నీ మనస్సు నిర్మలంగా ఉండాలి, పవిత్రంగా ఉండాలి. **విజితాత్మా** - నీ మనస్సు నీ కంట్రోలులో ఉండాలి. మీ హృదయంలోకి మీరు డీపెను అవుతూ ఉంటే దేహానికీ, మనస్సుకీ, ఇంద్రియాలకీ అతీతమైనటువంటి ఎనర్జీ అక్కడ ఉందని మీకు డైరెక్టుగా ఎక్స్‌పీరియన్స్‌లోకి వస్తుంది. భగవంతుడి టచ్ మీకు తెలుస్తూ ఉంటుంది. **జితేంద్రియః** - ఇంద్రియాలు చెప్పినట్టు నువ్వు వినకూడదు. నువ్వు చెప్పినట్టు ఇంద్రియాలు వినాలి. మనకి శత్రువులు అవే. ఇంద్రియాలు అంటే బయట ఉన్న దొంగలు కాదు, లోపల ఉన్న దొంగలు. ఆ ఇంద్రియాలని జాగ్రత్తగా కంట్రోలు చేసుకోవాలి. **సర్వభూతాత్మా భూతాత్మా** అంటే అందరిలోను ఒకే సద్వస్తువును చూస్తాడు. సమానబుద్ధి సంపాదించినవాడు పని చేసినా, పని చెయ్యని వాడితోటి సమానం. సమానబుద్ధి కూడా యోగమే. బేలెన్స్‌డ్ బ్రెయిన్ ఉన్నవాడు పుణ్యపాపాలని ఈ భూమిమీద వదిలేసి వెళ్ళిపోతాడు. వాడే బుద్ధిమంతుడు. వ్యాసుడు చెప్పినంత సాహిత్యం మన భారతదేశంలో ఇంక ఎవరు ఇంత సాహిత్యం చెప్పలేదు. మన క్షేమం కోరాడు, మనకి కష్టసుఖాలు నేర్పాడు. మన తల్లిదండ్రులు కంటే ఎక్కువ సహాయ సహకారములు వ్యాసుడు మనకి అందించాడు. ఆయన రచనల ద్వారా, ఆయన స్పోకెన్ ఎక్స్‌ప్రెషన్ ద్వారా, రిటెన్ ఎక్స్‌ప్రెషన్ ద్వారా మనకి చాలా మెస్సేజ్ ఇచ్చాడు వ్యాసుడు. ఆ వ్యాసుడి ఋణం మనం తీర్చుకోలేము.

## భవరోగాన్ని మాన్పే ఘనవైద్యుడు గురువు

భౌతికమైన దేహానికి రోగం వస్తే వైద్యుడి దగ్గరికి వెళుతున్నాము. "వాతము, పిత్తము, కఫము" ఈ మూడింటి వలన స్థూలదేహానికి జబ్బులు చేస్తున్నాయి. నాడి చూడగానే వీడి జబ్బు దేనివలన అని గ్రహించేస్తాడు వైద్యుడు. అది వాతము వలన వస్తే దానికొక మందు ఇస్తాడు, పిత్తము చేతనో, కఫము చేత వచ్చిందో అయితే వేరొక మందు ఇస్తాడు. అంటే పైకి రోగ లక్షణాలు ఒకేలా అనిపించినా దానికి మూలమైన కారణము ఏమిటి అనేది వైద్యుడికి మాత్రమే అర్థమవుతుంది. ఎవరి రోగానికి ఏ మందు అన్నది అతను నిర్ణయిస్తాడు. దానికి పత్యం కూడా చెపుతాడు. మందు మాత్రం మింగేసి పత్యం చేయకపోతే జబ్బు ఎప్పటికి

వాళ్ళు మనల్ని వదిలేస్తారు. మనం ఏరకమైన సహాయం చెయ్యని వాళ్ళు వచ్చి మనకి హెల్ప్ చేయవచ్చు. అందుచేత భగవంతుడు చెప్పిన పద్ధతి ప్రకారం వాళ్ళకి డ్యూటీ చెయ్యాలికాని ఎటాచ్‌మెంటు పెట్టుకోకూడదు. ఒక మనిషికి పది రూపాయలు ఇవ్వటంకంటే వాడు ఎలా జీవించాలో నేర్పటం గొప్పది. కష్టసుఖాలు వస్తే తట్టుకునే శక్తి వాడికి ఇవ్వటం మంచిది. ఒకో దేహానికి మంచి ప్రారబ్ధం ఉండవచ్చు, ఒకో దేహానికి చెడ్డ ప్రారబ్ధం ఉండవచ్చు. జీవితం పొడుగునా మంచి ప్రారబ్ధం ఉండదు. జీవితం పొడుగునా చెడ్డ ప్రారబ్ధం ఉండదు. మన శరీరం ఈ భూమి మీదకు వచ్చినప్పుడు పుణ్యం కొంత, పాపం కొంత కలిపి పంపుతాడు. పుణ్యప్రారబ్ధం నీకు అనుభవంలోనికి వచ్చినప్పుడు పొంగిపోకు. పాపప్రారబ్ధం నీకు అనుభవంలోనికి వచ్చినప్పుడు కుంగిపోకు. పుణ్యం సంతోష రూపంలో ఖర్చు అయిపోతుంది. పాపం దుఃఖ రూపంలో ఖర్చు అయిపోతుంది ఇది సూత్రం అని ఆచార్యులవారు చెప్పారు. మీరు జీవితం అంతా కష్టపడి, కష్టపడి వంద అంతస్తుల మేడ కట్టించారు అనుకోండి, భూకంపం వచ్చి వంద అంతస్తుల మేడ భూమిలోకి వెళ్ళిపోయిందనుకోండి, ఆ మేడ కూలిపోక ముందు నీ మైండు ఎలా ఉందో, కూలిన తరువాత కూడా నీ మైండు అంత క్వయిట్‌గా, అంత కూల్‌గా ఉంటే నువ్వు భగవంతుడు దయకు పాత్రుడవుతావు. నీకు డైరెక్టుగా మోక్షమే ఇస్తాడు.

కృష్ణుడు చెప్పిన సీక్రెట్ ఏమిటి అంటే మీరు ఏదైనా పనిచేసినప్పడు, ఆ పని చెయ్యటం ఎలాగూ తప్పదు ఆ పని అయిష్టంగా చెయ్యకండి. ఇష్టంగా చెయ్యండి. మీ ఇంట్లో ముసలివాళ్ళు ఉంటారు. మీరు వాళ్ళకి కాఫీ ఇచ్చేటప్పడు అయిష్టంగా ఇచ్చేబదులు ఇష్టంగా ఇవ్వండి. కాఫీ ఇవ్వటం ఎలాగూ తప్పదు అందుచేత కాఫీ ప్రేమతోటి ఇవ్వండి. చనిపోయిన వాళ్ళ గురించి దుఃఖపడకండి. బతికి ఉన్నవాళ్ళగురించి ఎందుకు ఇంకా బతికి ఉన్నారని మీరు బాధపడకండి. అలా బాధపడటం వలన మీ మనస్సు చిక్కపడుతుంది కాని మనస్సు పల్చబడదు. అసలు జ్ఞానం రావాలంటే ముందు మనస్సు చిరగాలి కదా. బట్ట చిరిగినట్టు మనస్సు చిరిగితేకాని జ్ఞానం వచ్చే అవకాశం లేదు.

**యోగయుక్తో విశుద్ధాత్మా విజితాత్మా జితేన్ద్రియః**
**సర్వభూతాత్మా భూతాత్మా కుర్వన్నపి నలిప్యతే** **(5-7)**

యోగయుక్తుడు అంటే కర్మని యోగంగా చేసేవాడిని యోగయుక్తుడు అంటారు. మీరు ఎటాచ్‌మెంటు లేకుండా పని చేస్తే అది కర్మయోగం అవుతుంది. నువ్వు చేసేపని నీ





కూడా ఒక స్వప్నంలాంటిదే. మీరు ఆత్మచింతన చేయండి. విషయచింతన వద్దు. ఆత్మచింతన చేసి ఆత్మానుభవం పొందండి. నిరంతరం గాథలు వింటూ ఉంటే బాధలు మిగులుతాయి, గాథల వలన బాధలు వస్తాయి అని రమణబోధ.

మీకు ముందు నేను అనే తలంపు వస్తుంది. నేను అనే తలంపు వచ్చాక ఇతర తలంపులు వస్తాయి. మీకు మంచి తలంపులు రావచ్చు, చెడు తలంపులు రావచ్చు కాని ముందు నేను అనే తలంపు వస్తుంది. మీరు సాధన చేసి మిగతా తలంపుల నుండి ఈ నేను అనే తలంపును తప్పించి, నేను అనే తలంపు ఎక్కడ నుండి ఉదయించి వస్తోందో, దాని మూలం లోనికి ఈ నేను అనే తలంపును పంపితే అక్కడ ఉన్న సత్యంలో అది లీనమవుతుంది, అప్పడు సత్యం నీకు ఎరుకలోనికి వస్తుంది. హృదయంలో ఉన్న సత్యం గురించి మీరు శ్రవణం చేయటం కాదు, మీ హృదయంలో దానిని అనుభవించాలి. హృదయంలో సత్యాన్ని అనుభవించటమే మీ జీవితగమ్యం, అది తప్పించి ఏ గమ్యాలు పెట్టుకొన్నా అవన్నీ స్వప్నసమానం. నువ్వు ఏ మార్గాన్ని అనుసరించినా ఆయనకు అభ్యంతరం లేదు, మీ నెత్తిమీద ఏదీ బలవంతాన రుద్దే అలవాటు రమణమహర్షిగారికి లేదు. నువ్వు ఏ మార్గం అవలంబించినా దేహము నేను అనే తలంపులో నుండి విడుదల పొందుతున్నావా, లేదా అనేది చూసుకో. అది మినహాయించి నేను ఏవో గొప్ప సాధనలు చేస్తున్నాను అంటే అవన్నీ పనికి వచ్చేవి కాదు. నువ్వు ఏ యోగంలో ప్రయాణం చేసినా నేను అనే తలంపులో నుండి విడుదల పొందాలి. అదే నిజమైన సాధన అంటే మిగతా సాధనలు అన్నీ అబద్ధమైన సాధనలు అని చెప్పకుండా చెప్పటం.

నువ్వు రోజూ చేసే కర్తవ్య కర్మను ఆసక్తి లేకుండా చెయ్యి. లాభం పట్ల, నష్టం పట్ల, జయం పట్ల, అపజయం పట్ల ఆసక్తి పెట్టుకోవద్దు. అన్ని శరీరాలు ఒకే పనిని చెయ్యవు. భగవంతుడు నీ శరీరానికి ఏ పని అయితే కేటాయించాడో ఆ పనిని ఉద్రేకపడకుండా, కీర్తికాంక్ష లేకుండా, నిర్మలంగా చెయ్యి. నువ్వు సత్యసాక్షాత్కారం పొందగలవా లేదా అనే విషయం వదిలెయ్యి. అసలు సత్యానుభవం పొందాలి, సత్యమే మన జీవితగమ్యం అని మీలో ఎవరికైనా ఉందా. సత్యానుభవం పొందటం మీద మీ సాధన, మీ ప్రయత్నం గురి పెట్టటం లేదు ఇంక మీకు సత్యానుభవం ఎలా కలుగుతుంది. ఇంటి దగ్గర కూర్చుంటే లోకం గొడవలు, గుడికి వెళితే ఏవో కోరికలు అడగటం. మీరు అడిగిన కోరికలు అన్నీ

భగవంతుడు నెరవేరిస్తే మీరు పూర్తిగా పాడైపోతారు అది మీకు తెలియటంలేదు. కోరికలను నెరవేర్చుకొంటూ కోరికలను జయించిన వాడు ఇంత వరకు ఈ సృష్టిలో ఎవడూ లేడు. ఈశ్వరసంకల్పం ప్రకారం ఈ సృష్టి అంతా నడుస్తోంది. ఈశ్వర సంకల్పం ఎవడికి అంటే దేహము నేను అనుకొనేవాడికి, జీవుడికి ఈశ్వరసంకల్పం, అసలు దేహబుద్ధే లేనివాడికి ఈశ్వర సంకల్పం ఏమిటి? ఈశ్వర సంకల్పాన్ని కూడా దాటించి మనలను తీసుకొనిపోయే ప్రయత్నం ఇక్కడ భగవాన్ చేస్తున్నారు. ఇది మీరు ఊహించలేరు. ఈ జీవుడిని, ఈశ్వరుడిని ఏ సత్యమైతే నడిపిస్తోందో అక్కడ మిమ్మల్ని నిలబెట్టటానికి చూస్తున్నారు. సత్యం గురించి మీకు తెలిసేవరకు మీకు ఫ్రీడమ్ లేదు. జీవుడు, దేవుడు, ఖర్మలు, జన్మలు ఈ అడవి అంతా ఏ సత్యాన్ని తెలుసుకొన్నాక దీనినంతా దాటివెళ్ళిపోతారో అక్కడికి మిమ్మల్ని మేల్కొలపటానికే రమణసందేశం, అక్కడికి మిమ్మల్ని మోసుకొనిపోవాలనేదే రమణ సంకల్పం. ఇది మీకు నచ్చిందా, నచ్చలేదా అనేది వేరే విషయం ఆయన చెప్పవలసింది ఏదో చెప్పాడు.

నువ్వు కర్మను ఆడంబరం లేకుండా, నిర్మలంగా చెయ్యి. ఆడంబరం కోసం చేస్తే దేహవాసన పెరుగుతుంది, లోకవాసన పెరుగుతుంది. నువ్వు మంచి పని అయినా ఆడంబరం కోసం చేస్తే దాని వలన నీకు పుణ్యం వచ్చినా ఆధ్యాత్మికంగా సున్న అయిపోతావు. దానివలన బయట ఏవో ఊరేగింపులు వచ్చినా హృదయవికాశం రాదు, హృదయం యొక్క లోతులు పెరగవు. గొప్పలకోసం మీరు పనులు చేస్తూ ఉంటే వాటివలన చివరకు మీకు తిప్పలు మిగులుతాయి. కర్మఫలం పట్ల కాంక్ష వద్దు. ఈశ్వరభావనతో పనిచెయ్యి, నువ్వు చేసే పనిగాని, నీకు వచ్చే తలంపులు గాని దేహభావనను పెంచకూడదు. ఆ రకంగా నువ్వు జీవించగలిగితే నీకు సత్యసాక్షాత్కారం అవుతుంది. నీకు ఇష్టం ఉన్నా, ఇష్టం లేకపోయినా హృదయంలో ఉన్న సత్యాన్ని తెలుసుకొని తీరాలి. ఈ శరీరం భూమి మీద తిరుగుతున్నప్పడే, ఈ శరీరం శవం అవ్వకముందే నువ్వు సత్యానుభవాన్ని పొందాలి, అలా నువ్వు సత్యానుభవం పొందకపోతే నువ్వు చాలా నష్టపోతావు అని ఏసు చెప్పాడు.

నువ్వు పెత్తనం చేయటం నేర్చుకొన్నావు, పని చేయటం నేర్చుకోలేదు. ఎవరు ఇచ్చినా పుచ్చుకోవటం నేర్చుకొన్నావు, ఇవ్వటం నేర్చుకోలేదు అంటున్నాడు రామకృష్ణుడు. పుచ్చుకోవటం, మింగేయటం బాగా నేర్చుకొన్నారు కాని మీకు గివింగ్ హేబిట్ అసలు లేదు. సమాజంలో అనేకమంది దురదృష్టవంతులు ఉంటారు. కష్టపడి పనిచేసినా కొంతమందికి కలిసిరాదు,





తలంపు ఏ వస్తువు మీద లేదో అది నీకు ఎదురుగుండా ఉన్నా దానిమీద నీకు ప్రీతి కలుగదు అన్నారు. నేను అనే తలంపు, నాది అనే తలంపు ఈ రెండే మనిషిని బంధించేవి. నేను అనే తలంపు లేకుండా నాది అనే తలంపు రాదు. మనం భగవంతుడిని రీచ్ అయ్యేవరకూ చనిపోవటం పుట్టటం, పుట్టటం చనిపోవటం ఇలా కర్మచక్రంలో తిరుగుతూ ఉంటాము. మనం చనిపోతే ఏదో నష్టపోతామేమో అనుకుంటున్నాము కానీ అది నిజం కాదు. చనిపోతే ఏమీ నష్టపోము అది ఒక తలంపు అంతే. మనం పుట్టటం వలన ఏదో లాభం వచ్చింది అనుకుంటాము. ఏమీ లాభం లేదు. ఎందుచేతనంటే నీలో అజ్ఞానం అలాగే ఉంది కదా. ఏ శరీరంలో నువ్వు ఉంటే ఆ శరీరంతోటి తాదాత్మ్యం పొందుతావు. అది నేను అనుకుంటావు. ఆ శరీరం పోతుంది. మళ్ళీ కొత్త శరీరం వస్తుంది. అప్పుడు ఆ శరీరాన్ని మళ్ళీ నేను అనుకుంటావు. నీ అవిద్య, నీ అజ్ఞానం ఎక్కడా బ్రేక్ అవ్వదు. అలా కంటిన్యూ అవుతూనే ఉంటుంది. ఇంక పుట్టటం వలన లాభం ఏమిటి? చనిపోవటం వలన నష్టం ఏమిటి? ఈ చావు పుట్టుకలు దేనికోసం అన్నారు.

భగవంతుడు ఉన్నాడు అని చెబుతున్నారు కదా, ఉంటే నాకు ఎందుకు కనబడటం లేదు అని ఒకరు భగవాన్‌ని అడిగారు. నీ రాంగ్ తింకింగ్‌లోంచి, నీ రాంగ్ హేబిట్స్‌లోంచి, నీకు ఉన్న మానసిక బలహీనతల్లోంచి ముందు బయటకు రా. అప్పుడు దేవుడు ఉన్నాడో, లేడో నీకు చూపిస్తాను అన్నారు భగవాన్. మనం ఒక చెడ్డ అలవాటు నేర్చుకోవటానికి 5 నిమిషాలు చాలు. కానీ ఆ చెడ్డ అలవాటులోంచి బయటకు రావటానికి ఒక జీవితం సరిపోదు. మనం పతనం అవ్వటానికి 5 నిమిషాలు చాలు. అది చెడ్డ అని తెలిసి అయ్యో మనం ఇటువంటి అలవాట్లలోకి వచ్చాము, ఈ అలవాటు మన శరీరాన్ని మానసికంగా బలహీనపరుస్తుంది అని తెలుస్తోంది. కానీ మళ్ళీ అందులోంచి బయటకి రావటానికి ఒక లైఫ్ సరిపోదు. అంటే పతనం అయిపోవటం తేలిక. బాగుపడటం అంటే నువ్వు జీవితం పొడుగునా కష్టపడి సాధన చేసినా నువ్వు ఒడ్డుకు వస్తావని చెప్పలేము. ప్రమాదం అంతా ఇక్కడే ఉంది. డ్యూటీవేరు, ఎటాచ్‌మెంటు వేరు. మీరు డ్యూటీ చెయ్యాలి కాని ఎక్కడా ఎటాచ్‌మెంటు పెట్టుకోకూడదు. ఎటాచ్‌మెంటు పెట్టుకోవటం వలన మీరు పాడైపోతారు. మనకి ముసలితనం వస్తే వాళ్ళు చూస్తారు, వీళ్ళు చూస్తారు అనుకుంటాము. మనల్ని ఎవరైతే చూస్తారు అనుకుంటామో వాళ్ళే మనల్ని చూడరు. మనం ఎవరికోసమైతే సంపాదిస్తామో

పెట్టుకోవద్దు. ఆసక్తి పెట్టుకుంటే ఆ పని నిన్ను బంధిస్తుంది. నువ్వు సత్కర్మ చేసి అక్కడ ఆసక్తిపెట్టుకుంటే అది సత్కర్మే అయినా నువ్వు జైలులో పడిపోతావు. సాధనలో ఫెయిల్ అయిపోతావు. గాంధీగారు భగవద్గీతకి వ్యాఖ్యానం రాసి దానికి అనాసక్తి యోగము అని పేరు పెట్టారు. **నిర్వైరః సర్వభూతేషు** - సమస్త ప్రాణికోటియందు ద్వేషము లేకుండా ప్రేమ, దయ కలిగియుండవలెను. మనకి ఎవరైనా అపకారము చేసారనుకోండి, వాళ్ళతోటి వైరం పెట్టుకుంటాము. నువ్వు వైరం పెట్టుకోవటానికి తగిన కారణం ఉన్నా అక్కడ నువ్వు స్నేహభావంతోటే ఉండు కాని విరోధభావంతోటి ఉండవద్దు. నువ్వు విరోధం పెట్టుకుంటే ద్వేషం వచ్చేస్తుంది. అప్పుడు మీరు ప్రాణాయామాలు చేసినా, యోగాభ్యాసాలు చేసినా కూడా మైండు అక్కడకే వెళ్ళిపోతుంది. మనస్సు బాహ్యముఖానికి రావటానికి రాగద్వేషాలే కారణం. నువ్వు విరోధం పెట్టుకోవటం వలన నీ మైండు పొల్యూట్ అయిపోతుంది. అందుచేత అందరిపట్ల ప్రేమకలిగి ఉండు. పరమాత్మ అందరి హృదయాలలో అంతర్యామిగా ఉన్నాడు. భోక్త ఆయన. నువ్వు ఎవరికైనా అన్నం పెట్టావు అనుకో, ఏదో ఎల్లమ్మతింది అని అనుకుంటావు. కానీ ఎల్లమ్మ తినలేదు. లోపల ఎంజాయ్ చేసేవాడు భగవంతుడే. **అహంవైశ్వానరో భూత్వా** - నేను మీ శరీరం అంతా వ్యాపించి అగ్నిరూపంలో మీరు తిన్న అన్నంకూడానేనే పచనం చేస్తున్నాను. ఎవరికైనా మనం అన్నం పెడితే వాడు సంతోషిస్తూ ఉంటే లోపల అంతర్యామిగా ఉన్న ఈశ్వరుడే ఎంజాయ్ చేస్తున్నాడు. మనం గుడికి వెడతాం, భగవంతుడి హారతి పళ్ళెంలో మనం రూపాయో, రెండు రూపాయలో వేస్తాము. నేను భగవంతుడికి దానం చేసాను అని ఎవడైనా అనుకుంటాడా, పూజ చేసి వచ్చాను అనుకుంటారు. నువ్వు గుడిలో ఏ మనస్తత్వంతోటి చేస్తున్నావో, నీతోటి మానవుడికి కూడా ఏదైనా సహాయం చేసినప్పుడు అదే మనస్తత్వంతోటి చెయ్యి. నీకు తెలియకపోవటం వలన మనిషికి చేసింది దానం అనుకుంటున్నావు, దేవుడికి చేసింది పూజ అనుకుంటున్నావు. అది దానం కాదు అది కూడా పూజే. నరుల రూపంలో ఉన్న వాళ్ళు అందరూ నారాయణ స్వరూపులే. అందుచేత లోపల ఎంజాయర్ ఈశ్వరుడే అనే విషయం మరచిపోవద్దు.

ఆచార్యులవారు ఏమని చెప్పారు అంటే నీకు నేనులోంచి నాది వస్తుంది. ఎక్కడైతే నీకు నాది అనే తలంపు ఉందో అక్కడ నీకు ప్రీతి కలుగుతుంది. ఈ బంగారం నాది, ఈ ఇల్లు నాది, ఈ ప్రోపర్టీ నాది అని నీకు ఆ వస్తువు మీద ప్రీతి కలుగుతుంది. నీకు నాది అనే





అనేకరకాలుగా ఇబ్బందులు పడుతూ ఉంటారు. అటువంటివారితో కొంత షేర్ చేసుకొనే బుద్ధి మీకు రావటంలేదు. ఎన్నాళ్ళు అయినా పుచ్చుకోవటమేనా మీ పని, ఇవ్వటం అలవాటు చేసుకోరా, మీకు షేరింగ్ లేదా అంటున్నాడు రామకృష్ణుడు. విగతజ్వరః అంటే జ్వరం లేకుండా పని చెయ్యి అంటే మనస్సును కూల్‌గా, క్వయిట్‌గా, కామ్‌గా పెట్టుకొని పనిచెయ్యి. ఎక్కడైతే పని చేస్తున్నావో అక్కడే నీ మనస్సు ఉండాలి. ఆశతో పనిచెయ్యకు, వచ్చినదానితో తృప్తిపడు. పెద్దపెద్ద ధనవంతులలో కూడా ఇచ్చే అలవాటు చాలామందికి ఉండదు. ఆశవలన పాడైపోయిన వారిని చాలామందిని మనం చూస్తూ ఉంటాము. నువ్వు చేసే పని శ్రద్ధగా చెయ్యి. దేహప్రారబ్ధాన్నిబట్టి వచ్చేది ఏదో వస్తుంది. ఆ వచ్చింది అంతా నువ్వే మింగేయకు, కొంత సమాజంతోటి షేర్ చేసుకో. జీవితంలో నీకు ఎటువంటి కష్టాలు వచ్చినప్పటికీ నువ్వు కుంగిపోవద్దు, ధైర్యంగా జీవించు. తుకారామ్ ఏమన్నాడు అంటే ఓ పాండురంగా! ప్రపంచంలో ఎవరికీ లేని కష్టాలు అన్నీ నాకు పంపావు అయినా నేను బాధకు గురి అవ్వటంలేదు. ఇంక అదనంగా ఏమైనా కష్టాలు పంపుదామంటే నీ దగ్గర కష్టాలు ఇంక ఏమీ లేవు. నీ చేతిలో నేను ఓడిపోలేదు, నా చేతిలో నువ్వే ఓడిపోయావు అంటాడు.

దుఃఖానికి, అశాంతికి తల్లి మమకారం. తల్లి లేకుండా బిడ్డ రాదు అలాగే మమకారం లేకుండా దుఃఖంరాదు. మీకు ఎక్కడా మమకారం లేకపోతే అసలు మీ మనస్సు చలించదు. అన్ని దుఃఖాలకు, అన్ని కష్టాలకు, అన్ని బాధలకు తల్లి ఎవరు అంటే మమకారం. నీకు మమకారం ఉంది కాబట్టే నువ్వు పాపం చేస్తున్నావు. మమకారం లేనివాడు ఎక్కడా పాపం చేయడు. భీష్ముడు నావాడు, ద్రోణాచార్యుడు నావాడు, వాడు నావాడు, వీడు నావాడు అంటున్నావు మరి నేను ఎవడి వాడను అర్జునా అంటున్నాడు పరమాత్మ. వీళ్ళందరు పేసింజర్స్ అంటున్నాడు. మనం రైలులో ప్రయాణం చేసేటప్పుడు కొంతమంది వచ్చి మన ప్రక్కన కూర్చుంటారు. అందరూ కలిసి ఏవో మాట్లాడుకొంటాము. మనం తినే వస్తువులు వారికి పెడతాము, వారు తినేవి మనకు పెడుతూ ఉంటారు. ఎవరి స్టేషన్ వచ్చినప్పుడు వారు దిగివెళ్ళిపోతారు. ఈ తాతగారు, తండ్రులు, పిల్లలు అందరూ ఖర్మవశాత్తు పేసింజర్స్‌లాగ సిద్ధమయ్యారు. ఇదంతా నిజంకాదు. రైలులో ప్రయాణించేటప్పుడు ఎవడు వచ్చి మన ప్రక్కన కూర్చుంటాడో మనకు తెలియదు అలాగే మన ఖర్మను బట్టి ఇంట్లోవారు సిద్ధమవుతారు. స్టేషన్‌లో దిగి వెళ్ళిపోయిన తరువాత ఎవరి దారి వారిదే అలాగే మన ఇంట్లోవారు కూడా చనిపోయిన తరువాత ఎవరి దారి వారిదే. ఖర్మనుబట్టి వాడు నీకు మనవడు, వాడికి

నువ్వు తాతగారు, ఖర్మబంధం తెగిపోతే తాతలేడు, మనవడు లేడు. ఖర్మబంధాన్ని బట్టి వారు మన ఇంట్లో సిద్ధమవుతారు, ఖర్మబంధం తెగిపోతే ఎవరి దారిన వారు పోతారు. ఇక్కడ పరమాత్మ ఏమని చెపుతున్నాడు అంటే నీలో అంతర్యామిగా ఉన్న వాడిని నేనే, నేనే సత్యాన్ని, నేనే ధర్మాన్ని, నువ్వు తెలుసుకోదగిన వాడిని కూడా నేనే అందుచేత నువ్వు ఏ పని చేసినా, ఏ మాట మాట్లాడినా నాకే అర్పించు అంటున్నాడు. నీదంటూ ఈ లోకంలో ఏమీ లేదు. ఐశ్వర్యం అంతా ఈశ్వరుడిదే. నిషిద్ధ కర్మలను, కామ్య కర్మలను విడిచిపెట్టు. మీ ఇంటి దగ్గర ఎంత డబ్బు ఉన్నా చెప్పులు ఎటువంటివో డబ్బు కూడా అటువంటిదే. చెప్ప నీ కాలుకు పట్టదు అనుకో నువ్వు ఇబ్బంది పడతావు అలాగే నీ కుటుంబానికి సరిపడ డబ్బు లేకపోతే మీరు ఇబ్బంది పడతారు. చెప్ప మీ కాలికంటే పెద్దది అయిపోయింది అనుకో నువ్వు కిందపడిపోతూ ఉంటావు. అలాగే నీకు డబ్బు ఎక్కువ అయితే గర్వం వచ్చి పతనమయిపోతావు.

బ్రహ్మం ఒక్కటే సత్యం. బ్రాహ్మీస్థితిని పొందటమే నువ్వు లక్ష్యంగా పెట్టుకో. బ్రాహ్మీస్థితిని పొందటానికి ప్రయత్నం చెయ్యి. మనం సాధన చేసి మన బుద్ధిలో ఉన్న పొరపాట్లలో నుండి విడుదల పొందాలి. మీ జీవితంలో తెలియక ఏదైనా పొరపాటు చెయ్యవచ్చు, కాని ఆ పొరపాటు రిపీట్ అవ్వకుండా చూసుకోవాలి. మీకు సాధనా బలం లేకపోతే ఆ పొరపాటు రిపీట్ అవుతూ ఉంటుంది. సంసారం అంటే ఏమీ లేదు రిపిటేషనే సంసారం. పూర్వజన్మ ప్రారబ్ధాన్ని బట్టి ఎప్పుడైనా మీరు తప్ప చెయ్యవచ్చు, అది మరల రిపీట్ అవ్వకుండా చూసుకోండి. నీకు కాలులో ముల్లు విరిగింది అనుకో, ఆ ముల్లు ఎక్కడ విరిగింది అని విచారణ చేస్తూ కూర్చోవద్దు. ఆ ముల్లును తీసేసుకో. అదేవిధంగా నీ బుద్ధిలో దోషాలు ఉంటే అవి ఎలా వచ్చాయి, ఎప్పుడు వచ్చాయి అనే విచారణ వద్దు, ఆ దోషాలను తొలగించుకోవటానికి ప్రయత్నం చెయ్యి. నువ్వు కల్మష రహితుడవు అవ్వాలి. రామకృష్ణుడికి చదువులేని మాట నిజమే కాని ఆయన యొక్క వైభవం ఎక్కడ ఉంది అంటే ఆయన జీవితంలో కపటంలేదు, కల్మషం లేదు, లౌక్యం అంటే ఆయనకు తెలియదు. నీ బుద్ధిలో కల్మషం ఉన్నప్పుడు నువ్వు తప్పలు చెయ్యకుండా ఉండలేవు. నీలోపల కల్మషం పెట్టుకొని నువ్వు నోటితో నిగ్రహంగా ఉందామని అనుకొన్నా ప్రయోజనం లేదు. ఇదంతా నేనే సాధిస్తున్నాను అనే అహంభావన నీకు ఉన్నప్పుడు నువ్వు తప్పలు చెయ్యకుండా ఎలా ఉండగలవు. నీ స్వభావం నీచేత తప్పలు చేయిస్తుంది. అందుచేత కల్మషంలో నుండి





తక్కువమంది ఉంటారు. అందరూ మనుషులే అయినా అందరికీ సత్యాన్వేషణ ఉండదు. భగవద్గీత సారం ఏమిటి అంటే సర్వేషుకాలేషు మామనుస్మరణ అంటే మీరు అన్ని కాలాల్లోను, అన్ని అవస్థల్లోను నిరంతరము నన్ను స్మరించుకోండి. మీ హృదయం నిండా లోకచింతన ఉంటే దేవుడు మీ హృదయంలో కూర్చోటానికి చోటు ఏది? నీ హృదయంలో నాకు చోటిచ్చి నీ హృదయంలో నన్ను నిలబెట్టుకో, దానిని జారిపోకుండా చూసుకో. నన్ను నీ జ్ఞాపకంలో పెట్టుకో. నువ్వు లోకం విషయాలు ఎలా గుర్తుపెట్టుకుంటున్నావో అలా నన్ను కూడా గుర్తుపెట్టుకో. నువ్వు మంచి మాటలు నేర్చుకుని, మంచి విషయాలు అధ్యయనం చేసి ఇతరులకు నువ్వు బోధించు. నీకు ఏదైనా మంచి విషయం తెలిసినప్పుడు ఇతరులకు టీచ్ చెయ్యి. అధ్యయనం, ప్రవచనం ఇది నువ్వు మరిచిపోవద్దు. నువ్వు ఇతరులకి అర్థం అయ్యేలాగ చెప్పగలిగితే అప్పుడు నా అనుగ్రహానికి, నా దయకు నువ్వు పాత్రుడవుతావు. టీచింగుకి కూడా భగవంతుడు చాలా ఇంపార్టెన్స్ ఇచ్చాడు.

**మత్కర్మ కృన్మత్పరమో మద్భక్తస్సఙ్గవర్జితః**
**నిర్వైర స్సర్వ భూతేషు యస్స మామేతి పాణ్డవ** **(11-55)**

**మత్కర్మకృత్** - మీరు స్వార్థరహితంగా ఏ పని చేసినా అది దేవుని పనే. మీరు చేతులతోటి పని చెయ్యండి, మనస్సులో భగవంతుడిని స్మరించుకోండి. ఏ పని చేసినా భగవదర్పితభావంతో పని చెయ్యండి. నువ్వు సెల్ఫ్‌లెస్‌వర్క్ చేయటం వలన నీకు మైండులో క్లారిటీ వస్తుంది కాని, సెల్ఫ్‌లెస్ వర్క్ నువ్వు చెయ్యకపోతే నీ మైండులో స్పష్టతరాదు. సత్కర్మ నిష్కామంగా చెయ్యాలి. అసలు నువ్వు సత్కర్మ చెయ్యకపోతే స్పిరిట్యువల్ హార్ట్‌లో ప్రవేశించటానికి నీకు దారికూడా కనబడదు. చేతులతోటి నా పని చెయ్యి, నన్ను ధ్యానం చెయ్యి. **మత్పరమః** - నన్నే గమ్యంగా పెట్టుకోండి. మీరు ఏ పని చేస్తున్నా, ఎలా ఉన్నా, ఎక్కడ ఉన్నా గమ్యంగా నన్ను పెట్టుకోండి. మీ జీవితంలో పొందవలసింది నన్నే. నన్ను రీచ్ అవ్వటానికి మీరు ప్రయత్నం చేయండి. **మద్భక్తః** - నువ్వు నాకు భక్తుడిగా ఉండు. మనం భగవంతుడి పట్ల భక్తిగా ఉండటం వలన భావశుద్ధి కలుగుతుంది. నీకు భావశుద్ధి కలిగితే చిత్తశుద్ధి కలుగుతుంది. చిత్తశుద్ధి అనే గేటు ద్వారానే మోక్షం కలుగుతుంది కాని, ఇంకో గేటు ద్వారా మోక్షానికి వెళ్ళలేము. మనం భగవంతుడిని ప్రేమించటం మొదలుపెడితే మనకి అక్కరలేని తలంపులు పోతాయి, దేహభావన తగ్గిపోతుంది. **సంఘవర్జితః** - ఎక్కడా ఆసక్తి

నీ హృదయంలో ఒక సత్యము ఉంది. నీ హృదయంలో ఒక సత్యము ఉందని ముందు నువ్వు గుర్తించాలి. భగవంతుడు నేను అందరి హృదయాలలో ఉన్నాను అని ఆయన ఎడ్రస్ కరెక్టుగా చెప్పాడు. కానీ మనం భగవంతుడు కోసం ఎక్కడెక్కడో వెదుకుతున్నాము. యాత్రలకి వెడుతున్నాం, యాత్రలకి వెళ్ళిరావటం వలన కొన్ని కష్టసుఖాలు తెలుస్తాయి. అక్కడ ఎంతోమంది పుణ్యాత్ములు తపస్సులు చేసారు కాబట్టి పుణ్య క్షేత్రాలలో వాళ్ళ వైబ్రేషన్స్ కూడా మన మీద పని చేస్తాయి. అంతమాత్రంచేత ట్రూత్‌రివీల్ అవుతుందని ఎక్కడా లేదు. నీ హృదయంలో ఉన్న సత్యము నీకు అనుభవంలోనికి రాకుండా నీకు ఫ్రీడం లేదు. అప్పటివరకు నువ్వు శవాల్ని మోస్తూ ఉండవలసిందే. నీకు రాబోయే శవాలు శూన్యం అవ్వాలి అంటే నువ్వు నిర్వాణసుఖం పొందవలసిందే. ఇంకో మార్గం ఏమీ లేదు.

మీరు సాధన చెయ్యండి. మీరు నన్ను స్మరించుకోవటం వలన మీలో ఏదైనా కల్మషం ఉన్నా నేను ఎలిమినేట్ చేస్తాను అని పరమాత్మ భగవద్గీతలో మనకి సపోర్టు ఇస్తున్నాడు. కాని బుద్ధుడు సపోర్టు ఇవ్వడు. మీరు చూడవలసింది నేను హృదయంలో ఎలా ఉన్నాను అని. నా మాట, చేత కూడా సెకండరీ, నేను హృదయంలో ఎలా ఉన్నాను, మీరు గుర్తించవలసింది అదే అని బుద్ధుడు చెప్పిన మెయిన్ టీచింగు. బుద్ధుడు కళ్ళు చాలా నిర్మలంగా ఉంటాయి, చాలా ప్రశాంతముగా ఉంటాయి. బుద్ధుడి కళ్ళల్లో ఎవరికీ ఏరకమైన వికారం కనబడదు. ఆ చూపువలన మనకి జ్ఞానం సంపాదించాలి అనేటువంటి జిజ్ఞాస కలుగుతుంది. బుద్ధుడు ముఖం చూడటం వలన పెద్ద సాధనలు అక్కరలేకుండా 150 మంది జ్ఞానం పొందారు. మహిమలు చేసేవాళ్ళు ఎవరైనా వస్తే బుద్ధుడు వాళ్ళని తనకూడా రావద్దు అని చెప్పేవాడు. మనిషి చనిపోవటానికి వందరోగాలు అక్కరలేదు. ఒక్కరోగం సరిపోతుంది అలాగే ప్రపంచంలో అనేక ఆకర్షణలు ఉన్నాయి నువ్వు ఏ ఆకర్షణకి లోనైనా పతనమైపోతావు. స్పిరిట్యువల్‌గానూ పతనమైపోతావు, భౌతికంగాను పతనమైపోతావు. గౌతమబుద్ధుడుకి మహిమలు చేసే శక్తి ఉంది కానీ మానవజాతికి ఆకర్షణ కలుగచేయకూడదని ఎప్పుడూ ఒక్క మహిమ కూడా చేయలేదు. బుద్ధుడు ఎప్పుడూ నిర్వాణసుఖం గురించే చెప్పేవాడు.

అందరూ మనుషులే అయినా సజ్జనసాంగత్యం చెయ్యాలనే బుద్ధి చాలామందికి ఉండదు. అందరూ మనుషులే అయినా సంఘాన్ని ప్రేమించే మనస్తత్వం గలవాళ్ళు





విడుదల పొందు.

గాలి లేనిచోట దీపం ఎంత నిర్మలంగా, నిదానంగా ఉంటుందో నీ మనస్సు అంత నిర్మలంగా ఉండాలి. నీ స్వాధీనంలో మనస్సు ఉండాలి కాని మనస్సు స్వాధీనంలో నువ్వు ఉండకూడదు. నీ ఇంద్రియాలు, నీ మనస్సు నీ స్వాధీనంలో ఉన్నప్పుడు ప్రపంచం అంతా నీకు శత్రువుగా ఉన్నా నిన్ను చేసేది ఏమీలేదు. మనస్సును నిగ్రహించుకోమని పరమాత్మ చెపుతున్నాడు. మనస్సు ఉందని నువ్వు అనుకొంటున్నావు కాబట్టి ఆయన అలా చెపుతున్నాడు. మనస్సు లేదని నీకు తెలిసినప్పుడు ఇంక నిగ్రహించుకోవటం ఏమిటి? నీకు సత్యానుభవం కలిగినప్పుడు నిగ్రహించుకోవటానికి మనస్సు అంటూ లేదని నీకు తెలుస్తుంది, అదే రమణ సిద్ధాంతం. జీవకోటి అందరి క్షేమం కోరుకో. అందరినీ నువ్వు ఉద్ధరించలేవు, అందరికి నీవు సహకరించలేవు కాని మానసిక దారిద్ర్యం పనికిరాదు అంటే అందరూ క్షేమంగా ఉండాలి, అందరూ శాంతిగా ఉండాలి అనుకొనే విషయంలో మటుకు దారిద్ర్యం పనికిరాదు. నీ ఇంట్లో దారిద్ర్యం ఉండవచ్చు కాని నీ భావనలో మటుకు దారిద్ర్యం పనికిరాదు. నువ్వు అందరి క్షేమం కోరుకొంటూ ఉంటే, ఆధ్యాత్మికంగా అభివృద్ధి పొందటానికి అది నీకు సహకరిస్తుంది. ఇతరుల క్షేమం కోరుకోవటం వలన నీకు ఆనందం కలుగుతుంది, శాంతి కలుగుతుంది.

భగవంతుడు ఉన్నాడాలేడా, భగవద్గీత చెప్పేదంతా నిజమా అబద్ధమా అని ఇలా కొంతమందికి ప్రతీ చిన్న విషయానికి అనుమానం వస్తుంది. వివేకానంద కూడా మొదటలో ఎక్కువ అనుమానం పడేవాడు. రామకృష్ణుడి అనుగ్రహం వలన ఆయనకు అనుమానాలు పోయినాయి. నువ్వు ప్రపంచం అంతా తిరిగి బోధించవలసి ఉంది, ఇలా అనుమానాలు పెట్టుకొంటే నీకు బోధించటానికి యోగ్యత రాదు, అందువలన అనుమానాలు పెట్టుకోవద్దు అని రామకృష్ణుడు చెప్పాడు. దైవానుగ్రహం, గురువనుగ్రహం ఉంటేగాని మనం సందేహాలనుండి విడుదల పొందలేము. నువ్వు కల్మషాలనుండి బయటకు రావాలి, సందేహాలనుండి బయటకు రావాలి, మనస్సును స్వాధీనంలో పెట్టుకోవాలి, జీవకోటి క్షేమం కోరుతూ ఉండాలి, నీకు విషయబుద్ధి ఉండకూడదు, ఆత్మబుద్ధి కలిగి ఉండాలి, ఈ రకంగా జీవించినప్పుడే నువ్వు బ్రాహ్మీస్థితిని పొందుతావు. సమాజంలో ఏరకమైన చెడ్డ జరుగుతున్నప్పటికీ కోరిక, కోపం ఈ రెండే కారణం. ఈ రెండూ తలంపులే. వీటిలో నుండి

ఎవడైతే విడుదల పొందాడో వాడు మాత్రమే ఆత్మజ్ఞానం పొందగలడు. మీకు నిజంగా సత్యాన్వేషణ ఉంటే మీకు శత్రువులు బయటనుండి రారు, మీ ఇంట్లో వారే మొదట మీకు శత్రువులు అవుతారు. అది ముందు అనుకొనే మీరు సాధన ప్రారంభించండి. అది కూడా తట్టుకోగల శక్తి మీకు ఉండాలి. దానిని చూసి మీరు ఆశ్చర్యపడకూడదు. మీరు ఇంకోటి నేర్చుకోవాలి. ఎవరైనా మీతో అసూయతోటి మాట్లాడుతున్నారు అనుకోండి, మీరు అసూయను గుర్తించకూడదు. వారితో మీరు నార్మల్‌గానే మాట్లాడాలి. ఎందుచేతనంటే వారి అసూయ మీకు అస్తమాను జ్ఞాపకం వస్తూ ఉంటే మీకు కూడా అసూయ వచ్చేస్తుంది. అసూయ వలన మీకు ఏమీ కలిసి రాదు. అసూయ అనే నిప్పు కణం మీ మనస్సులో ప్రారంభమైతే దానిని వెంటనే ఆర్పేయండి, దానిని తలంపు రూపంలో ఉన్నప్పడే ఆర్పేయండి లేకపోతే అది బలపడిపోయి కొంపలు తగులబెడుతుంది.

మీరు ఏదో మంచి గుణాన్ని, గొప్ప గుణాన్ని తీసుకొని ప్రాక్టీసు చెయ్యండి, అప్పడు మిగతా కళ్యాణ గుణాలన్నీ మీ దగ్గరకు వచ్చేస్తాయి. ఇప్పడు ఈ శరీరాలు కనిపిస్తున్నాయి, కొంతకాలానికి ఈ శరీరాలు అన్నీ రాలిపోతాయి. ఈ శరీరంలో ఉండగానే నువ్వు సాధన చేసి బ్రాహ్మీస్థితిని పొందు. దానివలన లాభం ఏమిటి అంటే ఈ శరీరం పోయినప్పడు సంపద అంతా పోతుంది, చుట్టాలు పోతారు, స్నేహితులు పోతారు. కాని నువ్వు బ్రాహ్మీస్థితిని పొందితే శరీరం పోయిన తరువాత కూడా ఆ స్థితి కంటిన్యూ అయిపోతుంది, అప్పడు ఇంక నువ్వు శవాలను మోయనక్కరలేదు.

**(సద్గురు శ్రీ నాన్నగారి అనుగ్రహభాషణములు, 15-07-2011, హైదరాబాదు)**

ప్రియమైన ఆత్మబంధువుల్లారా,

ఈరోజు గురుపూర్ణిమ. వేదవ్యాసుడు ఈ భూమి మీద అవతరించిన రోజు ఆషాడపూర్ణిమ. ఈ ఆషాడ పూర్ణిమనే వ్యాసపూర్ణిమ అని, గురుపూర్ణిమ అని పిలుస్తారు. గురుపూర్ణిమ రోజన ఎవరి గురువుని వారు ఆరాధించుకుంటారు. ఇది సాంప్రదాయం. వ్యాసుడి అసలు పేరు కృష్ణద్వైపాయణుడు. వ్యాసుడికి చాలా పేర్లు ఉన్నాయి, కానీ ఆయనకి ప్రసిద్ధి పొందిన పేరు వేదవ్యాసుడు. వ్యాసుడు ఈ భూమి మీదకు రాకముందు వేదాలు ఒక రాశి కింద ఉండేవి. వ్యాసుడు అవతరించాక వేదం యొక్క రాశిని నాలుగు వేదాలకింద విభజించాడు కాబట్టి ఆయనకి వేదవ్యాసుడు అనే పేరు వచ్చింది. ఋగ్వేదం, యజుర్వేదం,





అధర్వణవేదం, సామవేదం అని నాలుగు వేదాలకింద విభజించాడు. భారతదేశంలో 5000 సంవత్సరాలనుంచి ఈ వ్యాసపూర్ణిమ ఉత్సవం జరుగుతోంది. మన భారతీయ సంస్కృతికి మూలం వాల్మీకి, వ్యాసుడు. రామాయణం రచయిత వాల్మీకి, మహాభారతం రచయిత వ్యాసుడు. పూర్వం మన సాహిత్యం అంతా మంత్రరూపంలోనే ఉంది. వాల్మీకి దానిని శ్లోకంలోకి తీసుకువచ్చాడు. వాల్మీకి రామాయణాన్ని ఆదికావ్యం అని పిలుస్తారు. ఆ మంత్రాలు మనకి అర్థమవ్వటం కష్టం అందుచేత వ్యాసుడు ఆ నాలుగు వేదాల యొక్క సారం తీసుకొని దానిని కథల రూపంలో మహాభారతం రచించాడు. అది లక్ష శ్లోకాల గ్రంథము. ఆ మహాభారతంలోనే భగవద్గీత ఇమిడి ఉంది.

మహాభారతాన్ని మనభారతదేశంలో పంచమవేదం అంటారు. ఈ మహాభారతంలో లేనిది ప్రపంచంలో ఎక్కడా ఏమీ లేదు. ప్రపంచంలో ఎక్కడా లేనిది భారతంలో ఉంది అని వ్యాసుడు చెప్పాడు. వ్యాసుడు వేదాలసారాన్ని 18 పురాణాలుగా వ్రాసాడు. వ్యాసుడు తరువాత వచ్చినటువంటి పెద్ద ఆచార్యుడు ఆదిశంకరాచార్యులు. వ్యాసుడు అంటే సముద్రుడు. భగవద్గీత చెప్పినవాడు నారాయణుడు, అది విన్న వాడు అర్జునుడు. రచన చేసినవాడు వ్యాసుడు. దానిని శ్లోకబద్ధం చేసి ఒక క్రమంలో నియమించినవాడు వేదవ్యాసుడే.

**ప్రశాన్తమనసం హ్యేనం యోగినం సుఖ ముత్తమమ్,**

**ఉపైతి శాన్తరజసం బ్రహ్మ భూత మకల్మషమ్ (6-27)**

మనస్సులో ఎటువంటి వికారములు లేకుండా ప్రశాంతముగా ఉండాలి. ఉత్తమ సుఖం అంటే బాహ్యమైన వ్యక్తులతోటి కాని, బాహ్యమైన వస్తువులతోటికాని, బాహ్యమైన సంఘటనలతోటికాని సంబంధము లేకుండా నీకు స్వతంత్రముగా వచ్చే సుఖమే ఉత్తమ సుఖం. ఆ ఉత్తమసుఖానికి మనం అందరం వారసులం కావాలి. ఉపైతిశాన్త రజసం అంటే మనకి రజోగుణం అణగాలి. లోకవాసన ఎక్కువగా ఉన్నవాడికి రజోగుణం ఎక్కువగా ఉంటుంది. అందుచేత లోకవాసనను తగ్గించుకొంటూ రావాలి, అకల్మషమ్ అంటే నువ్వు కల్మషం లేకుండా చూసుకో. నువ్వు మనస్సులో కల్మషం పెట్టుకొని పైకి కల్మషం లేనట్టు నటించినా, ఒక మనిషి ఇంకొక మనిషిని మోసం చేయవచ్చును కాని మన అంతర్యామిని మోసం చేయలేము. అది సాధ్యము కాదు. బ్రహ్మ భూతమ్ అంటే బ్రహ్మభావన పొందినవాడు, అకల్మషమ్ అంటే దోషరహితుడు అయిన ధ్యానయోగి ఉత్తమసుఖం పొందుతాడు.

## సద్గురు శ్రీ నాన్నగారి అనుగ్రహభాషణములు

| | | |
|---|---|---|
| అక్టోబరు | 2 | శ్రీ రమణ క్షేత్రం, జిన్నూరు |
| అక్టోబరు | 16 | శ్రీ రమణ క్షేత్రం, జిన్నూరు |
| అక్టోబరు | 23 | అమలాపురం |

With malice to none, Charity even unasked, and help to all creatures in thought, word and deeds, is the pious nature of good men, always.

- Mahabharatha

## "నేను - నాది"

మార్గం ఏదైనా నేను (అహంకారం), నాది (మమకారం) అను భావన నుండి విడుదలపొందడమే సాధన గమ్యం. 'నేను-నాది' అనేవి ఒక దానిపై ఒకటి ఆధారపడి ఉంటాయి. కావున నేను, నాదిలో ఏ ఒక్కటి నిర్మూలింపబడినా రెండవది మిగలదు. కాబట్టి నేనును నిర్మూలించే జ్ఞానమార్గమైనా, నాదిని నిర్మూలించే భక్తిమార్గమైనా రెండింటి గమ్యము ఒక్కటే. కాని మనము సాధన పేరు చెప్పి సంసారాన్ని తయారు చేస్తున్నాం. స్వరూపంగా ఉండేది మోక్షం, దానికి అన్యంగా భావన చేసేది సంసారం. రోగం ఒకటి, మందు ఒకటి అవుతోంది. సమస్యను అవగాహనతో విచారణ చెయ్యకుండా సమాధానం వెదుకుట సరికాదు. "నేను" అంటే ఆత్మ, మరి నాకన్న భిన్నముగా మిథ్యాప్రపంచం నుండి ఏమి ఆశించినా సంసారం తయారవుతుంది. భగవాన్ శ్రీ రమణమహర్షి నీ సహజస్థితిలో ఉండు అంటారు. సహజస్థితి నుండే స్వతంత్రమైన శాంతి, ఆనందం నేనుగా వ్యక్తం అవుతాయి. అసహజస్థితి నుండి దుఃఖం, క్లేశం వస్తాయి. జీవితాన్ని అత్యంత సహజంగా జీవించాలి, పరమాత్మ కరుణను దర్శించాలి. ఈశ్వర కృప అంటే దుఃఖం ఉండకూడదు, రాదు అని కాదు. ప్రారబ్దం వదలిన బాణం లాంటిది ప్రారబ్ద ఫలితాలైన సుఖ, దుఃఖాలను అనుభవిస్తూ, నేనవరో? తెలుసుకొనే ప్రయత్నం చెయ్యాలి. ఆ ప్రయత్నం వర్తమానంలోనే, ఇప్పుడే, ఇక్కడే జరగాలి.

**- చావలి సూర్యనారాయణ మూర్తి, అమలాపురం**

## ఇతరులను బోను ఎక్కించటం కాదు - నీ మనస్సును బోనెక్కించు

ఇతరుల తప్పలను, దోషాలను కనుక్కోవటాన్ని ప్రయత్నిస్తున్నాము అంటే ఆ దోషాలను మనలోకి ఆహ్వానిస్తున్నాము. ఇది సత్యం. ఆ తప్పలో కొంత పంచుకొంటున్నాము. అది ధర్మ నిరతికాదు. ఇతరుల దోషాలను ఎన్నకపోవటం వాళ్ళ మంచి కోసం కాదు అది మన మంచికే దాని వల్ల మనకు మనమే సాయం చేసుకొన్నవారమౌతాము. ఈ విమర్శనాబుద్ధికి, నిందాత్మక బుద్ధికి దోషాలు ఎన్నో బుద్ధికి మనం అతీతులము కావాలి. "పాపాన్ని ద్వేషించు - పాపిని ద్వేషించకు" అన్నది ఆర్యోక్తి. ఒక మనిషి తప్ప చేస్తూ ఉంటే అతన్ని నిరోధించటానికి, ద్వేషించటానికి మనకు హక్కు లేదు. అతనిలో దైవత్వాన్ని చూడాలి. ప్రతీ వస్తువులోనూ ప్రతీచోట భగవంతుణ్ణి చూడాలి. మొక్క మొలవాలంటే బీజం నశించి తీరాలి, ప్రకాశించాలంటే దీపపు వత్తి కాలాలి. అలాగే దేవుడై జీవించాలంటే అహంకారాన్ని బహిర్ముఖతను నశింపచేసుకోవాలి. అందరినీ భగవంతుడు చూచుకొంటున్నాడు. వాళ్ళను ఎలా సంస్కరించాలో ఆయనకు తెలియదా! మహమ్మద్ ప్రవక్త "నీ మంచినీ, నీ చెడును నా దగ్గర ఉంచాను నీవు మరచిపోయి ఉండవచ్చును కాని నీకు ఎప్పడో ఒకప్పడు రుచి చూపించి తీరుతాను" అన్నారు. మనం నరమాత్రుడు కూడా చూడలేని కటిక చీకటిలో ఒకరికి ద్రోహం చేస్తే తిరిగి మనలను వెలుగులోకి తీసుకొనివచ్చి ఆ ద్రోహి చింతన ఫలాన్ని తిరిగి మనకు అనుభవించే వ్యక్తులను సిద్ధంగా ఉంచుతాడని అర్థం. బుద్ధుని వద్దకు ఒకరు వచ్చి మీతో వాదించి మిమ్ములను ఓడించటానికి వచ్చాను అంటే "నన్ను వాదంలో ఓడిస్తే నీకు ఏ ప్రయోజనం లేదు. నీ మనస్సును నీవు ఓడిస్తే నిర్వాణసుఖం నీకు అందుతుంది" అన్నారు. శ్రీనాన్నగారు "ప్రతీ తలంపుకు, ప్రతీ మాటకు, ప్రతీ చేష్టకు ప్రతిస్పందన తప్పనిసరిగా ఉంటుంది అన్న విషయం మరిచిపోకండి. వాళ్ళు చెడ్డవాళ్ళు అనే గోల మీకు ఎందుకు అందరినీ నియమించేవాడు ఈశ్వరుడే. ఎందుకు ఈ గోల" అన్నారు. సహనం ఉన్న వానికే ఆధ్యాత్మిక జీవనం సాధ్యపడుతుంది. మనం సాక్షీభూతులుగా ఉంటే గురుదేవులు మనకు చేసే అపూర్వమైన సహాయానికి మనవంతు మనం సహాయం చేసుకొన్నట్లు వారిక్రియలకు మనం తోడ్పడినట్లు లెక్క. వాసనలు ప్రోగుచేసుకొంటే సత్యానుభవం సాధ్యం కాదు. సాధకునకు ఏకాంతవాసం, అంతులేని ఓర్పు అంతులేని సహనం కావాలి అది ఉంటే జీవితం సఫలతను పొందుతాము. మన దగ్గరకు వచ్చి ఎవరైనా సలహా అడిగితే ధర్మబద్ధంగా సూచించవచ్చు. అంతేగాని ఇతరుల వ్యవహారాల్లో తలదూర్చరాదు. దూరిస్తే కర్మలు అంటుకొని 'గతి'ని నిరోధించుకొన్నవారమౌతాము.

**- సాగిరాజు రామకృష్ణంరాజు, అర్ధవరం**